# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
1 జులై 2024

తెలంగాణ ప్రాంతీయం


## రైతు భరోసాపై నేడు మునగాలలో అభిప్రాయ సేకరణ

**మునగాల,జూన్ 30 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రణా ళికలు రూపొందిస్తుం దని, మునగాల పీఏసీఎసలో పరిధి లో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన రైతుల నుంచి సూచన లు, సలహాలు, అభిప్రాయ సేకరణకు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ మహాజన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆదివారం మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. .రైతుభరోసాను పటిష్టవంతంగా అమలు చేయడంపై విధివిధానాలు రూపొందించడానికి ప్రభుత్వం రైతుల నుంచి సలహాలు, సూచనల పేరుతో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, మునగాల సొసైటీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సూచనలు సలహాలు ఇచ్చి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన అన్నారు.

### రేపటి నుంచి

## అమల్లోకి కొత్తచట్టాలు



**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**జగిత్యాల, జూన్ 30(నినాదం న్యూస్):** జూలై 1 నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్నట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నా రు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం. జిల్లాలోని ఉన్న పోలీసు అదికారులకు, సిబ్బందికి విడతల వారీగా శిక్షణ కార్యక్రమని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం, వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం,నేరాల విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందని అన్నారు. కొత్త చట్టాల వర్తింపు, నేరాలు, దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.



### కళ్లెం పెంటారెడ్డి జ్ఞాపకార్థంగా

## ఏసీ కన్వెన్షన్ హాల్ నిర్మించడం అభినందనీయం

**- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**

**ఎల్బీనగర్ నినాదం ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంత పెద్దలు కీ.శే. స్వర్గీయ శ్రీ కళ్లెం పెంటా రెడ్డి గారి తృతీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి వినాయక నగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనం నందు మొదటి అంతస్తులో ఏసీ కన్వెన్షన్ హాల్ నిర్మించడం జరిగింది. %+ఎవీజ% డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి గారు మరయు వారి కళ్లెం కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి %సా.జ% కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ హయత్ నగర్ ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో కూడా స్వర్గీయ శ్రీ కళ్లెం పెంటా రెడ్డి గారు లయన్స్ క్లబ్ గవర్నర్గా వారు ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేవారు.హయత్ నగర్ గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న ప్రతి గ్రామాలలో పేద విద్యార్థులు చదువుకునేందుకు విద్య బోధనను పెంపొందించేందుకు గవర్నమెంట్ పాఠశాలలు, కళాశాలలు గదులు నిర్మించి మరెన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు మంచి ప్రయోజనాలు కలిగే విధంగా ముందుకు సాగేందుకు వారు కృషి చేశారు అని అన్నారు.వివిధ ప్రాంతాలలో దేవాలయాలు నిర్మాణం కొరకు పెంటా రెడ్డి గారు తన వంతు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు కూడా ఇచ్చే వారు అదేవిధంగా స్వయంగా నేను మన్సూరాబాద్ లో నిర్మించే సాయి బాబా దేవాలయానికి కూడా 1.00 లక్ష రూపాయలు వారు విరాళం ఇచ్చి కూడా నన్ను ఉత్తేజపరిచారు..చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరించే అజాతశత్రువు మన పెంటా రెడ్డి గారు అని స్మరించుకున్నారు, అదేవిధంగా వారు చేసిన సేవా కార్యక్ర మాలను వారి కుటుంబ సభ్యులు మరింత ముందుకు తీసుకెళ్తూ పెంటా రెడ్డి గారి పేరును చిరస్థాయిగా నిలిచే విధంగా చేయాలని అన్నారు. బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డి,కళ్లెం శంకర్ రెడ్డి,నక్క దర్శన్,కాలనీ వ్యవస్థాపకులు సీతారామ శర్మ, విష్ణువర్ధన్ రాజు,జిట్ట మహేష్, మురళీధర్ గౌడ్, కొండల్ రెడ్డి మరయు కుటుంబ సభ్యులు కాలనీ సంక్షేమ సభ్యులు మరయు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే పూజలు

**మల్యాల ,జూన్ 30 ( నినాదం న్యూస్) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ఆదివారం పూజలు నిర్వహించారు. ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని కొండగట్టు కు వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయనకు శ్రీ స్వామీ వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం శ్రీ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు జనగం శ్రీనివాస్ , ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి,



మిట్టపల్లి దశరథం మిట్టపల్లి దశరతం తదితరులు ఉన్నారు తదితరుల ఉన్నారు.

## గంజాయి పట్టివేత

### నిందితుడ్ని రిమాండ్ తరలింపు..

**ఎల్బీనగర్ నినాదం ప్రతినిధి :** వాహనాల తనిఖీలలో బయటపడ్డ గంజాయి, పాత నేరస్థుడుని అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించిన నాగోల్ పోలీసులు నిజామాబాద్ నుండి హైదరాబాద్ కి అక్రమంగా గంజాయి తరలింపు. కారులో అమర్చిన సిఎన్జి గ్యాస్ సిలిండర్ లోపల అక్రమంగా నిలువా చేసి తరలిస్తున్న గంజాయి ముఠాను అరెస్ట్ చేసిన నాగోల్, ఎల్బీనగర్ జోన్ పోలీసులు ,క్యాబ్ డ్రైవర్ విధులు నిర్వర్తిస్తున్న విజయవాడకు చెందినబోయిన పల్లి సురేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు గతములో ఇతనిపైన ఖమ్మం, మరియు నిజామాబాద్ లో పలు పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులో నిందితుడు..నిందితున్ని వద్ద నుండి 9 లక్షల విలువ జేసే 32 కిలోల గంజాయి,



మొబైల్ ఫోన్, ఫిట్నెస్ లేని మారుతి కారు స్వాధీనం.

# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది

**కరీంనగర్, జూన్ 30(నినాదం న్యూస్ ):**
పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపులు, నిధుల కేటాయింపు, సింగరేణి ప్రైవేటీకరణ దుష్ప్రచారంసహా అన్ని అంశాల్లోనూ కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. నిధులు కేటాయింపు, అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి విషయంలో బీజేపీ ఎమ్మెల్యేలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపడం దుర్మార్గమన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ప్రజలు ఓట్లేస్తేనే గెలిచారనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విధంగా వ్యవహరిస్తే పరిస్థితి ఎట్లుంటుందో ఆలోచించాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగా రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు తమ వద్దకు వస్తే పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లో బండి సంజయ్ కుమార్ తనను కలిసిన మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఏమన్నారంటే,టీ 20 ప్రపంచ కప్ లో భారత్ విజయం సాధించడం సంతోషం. 140 కోట్ల మంది ఆనందంతో ఉన్నారు. భారత్ గెలవాలని ప్రతి



ఒక్కరూ మనస్ఫూర్తిగా కోరుకున్నరు. ఈ దేశమ్మీద భక్తిభావం ఉన్న వారంతా టీవీల్లో వీక్షించారు. ప్రతి భారతీయుడు తానే గెలిచినట్లుగా సంతోషపడుతున్నడు. ఇంత గొప్ప విజయాన్ని అందించిన భారత టీంకు శుభాకాంక్షలు. గతంలో రెండుసార్లు ప్రపంచకప్ గెలిచిన స్మృతులను గుర్తు చేసుకుంటున్నారు.బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ కు తేడా లేదు. రెండు పార్టీలు ఫిరాయింపులకు పాల్పడుతున్నయ్. గతంలో బీఆర్ఎస్ చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది ఇది సిగ్గు చేటు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు నిధులకు కేటాయింపులో తీవ్ర వివక్ష చూపుతూ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రమే అభివృద్ధి నిధులిస్తోంది. బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులివ్వడం లేదు. బీజేపీ గెలిచిన చోట్ల ఆయా నియోజకవర్గాల్లో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులకు నియోజకవర్గ ఇంఛార్జీలుగా పెట్టి నిధులిస్తోంది. ఇది సరికాదు సింగరేణి ప్రైవేటీకరణపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ ఇట్లనే దుష్ప్రచారం చేస్తే ప్రజలు బుద్ధి చెప్పారు. నాడు బీఆర్ఎస్ చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తోంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.జనసేనతో పొత్తుపై పవన్ కళ్యాణ్ తన ప్రతిపాదనను బీజేపీ ముందుంచారు. దీనిపై జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులుసహా పార్టీ నాయకత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందే తప్ప బండి సంజయ్ చెబితేనో ఇంకొకరు చెబితేనో పొత్తుపై నిర్ణయం తీసుకునే పార్టీ బీజేపీ కాదన్నారు.

# ప్రమాద బాధితులు సతీష్ రెడ్డి వినీతలను ప్రభుత్వం ఆదుకోవాలి

- గిద్దె రాజేష్
- కోదాడలో బంధువుల ఇంటికి వెళుతున్న క్రమంలో అన్నా, చెల్లెలికి రోడ్డు ప్రమాదం
- ఒకరు కాలును కోల్పోయి, మరొకరు కోమాలో.....
- నేటికీ హాస్పిటల్లోనే... ప్రభుత్వం వైద్య సాయం అందించాలని డిమాండ్
- ముఖ్యమంత్రికి,మంత్రులకు భారత వికలాంగుల పరిరక్షణ సమితి ఆదుకోవాలని వినతి



**మునగాల, జూన్ 30 (నినాదం న్యూస్):**
మునగాల మండల పరిధిలోని జూన్ 6వ తారీకు బరాఖత్ గూడెం గ్రామ సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యాపేట కు చెందిన ఆడిదెల వినీషా రెడ్డి, సతీష్ రెడ్డి గాయపడిన ఘటనలో ఒకరు కాలును కోల్పోయి, మరొకరు కోమాలో ప్రస్తుతం హైదరాబాదు హాస్పటల్లో చికిత్స పొందుతున్న వీరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహాలు చొరవ చూపి వైద్య ఖర్చు నిమిత్తం 15 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆదివారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మునగాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గిద్దె రాజేష్ మాట్లాడుతూ....జూన్ 6న మునగాల మండలం బరాఖత్ గూడెం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రమాదంలో ఒక కాలును పూర్తిగా కోల్పోయి హైదరాబాదులో చికిత్స పొందుతున్న వికలాంగురాలు అడిదెల వినీషా రెడ్డి, కోమాలో ఉన్న ఆమె అన్న అడిదెల సతీష్ రెడ్డికీ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 లక్షల ఆర్థిక సహకారం అందించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు మునగాల మండల కేంద్రంలో సీఐ, ఎస్.ఐ లను రాజేష్ కలిసి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకోని బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.సూర్యాపేట మున్సిపాలిటీ కీ చెందిన అడిదెల రామచంద్రారెడ్డి, అనసూయమ్మల కుమారుడు కుమార్తె అయిన అడిదెల వినిష సతీష్ రెడ్డిలు జూన్ 6 సూర్యాపేట నుంచి కోదాడలో తమ బంధువుల ఇంటికి బైక్ పై వెళుతుండగా బరాఖత్ గూడెంలో సమీపంలో ఏపీ31టిఈ058 మహేంద్ర బొల్లెరో వాహనం అతివేగంగా వచ్చి డికొట్ట కొట్టడంతో ప్రమాదంలో ఆడిదెల వినీషా రెడ్డి ఒక కాలు అక్కడికక్కడే విరిగిపోగా ఆమె అన్న అడిదెల సతీష్ రెడ్డి చెవిలో నుంచి రక్తం పడి కోమలకు వెళ్లిపోవడంతో ఇద్దరినీ వైద్య నిమిత్తం హైదరాబాద్ తరలించారు. ప్రస్తుతం వీరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని ఇప్పటికే వైద్య ఖర్చులు నిమిత్తం 15 లక్షల వరకు ఖర్చు అయిందని అయినప్పటికీ నేటి వరకు అమ్మాయి పూర్తిగా కోలుకోలేదని యాక్సిడెంట్ చేసిన వ్యక్తి నేటి వరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని, తాను పేదవాడినని తాను ఏమీ సహకరించలేనని తాను కూలి కోసమే డ్రైవింగ్ కు వచ్చానని తెలపడంతో పాటు వెహికల్ ఓనర్ ని సంప్రదించి అడగగా వెహికల్ వేరేఅతనుకు లీజుకు ఇచ్చానని ఏమైనా ఉంటే అతడిని సంప్రదించాలని తెలపగా వెహికల్ లీజు దారున్ని సంప్రదించి సాయం అందించాలని కోరగా తాను వెహికల్ లీజుకు తీసుకున్నాను తప్పితే వెహికల్ తనది కాదని ఆయన చెప్పటంతో వెహికల్ అసలు ఓనర్ ను సహకారం అందించాలని కోరగా తాను పేదవాడినని డ్రైవర్ లీజుకు తీసుకున్న వ్యక్తి తాను ముగ్గురం కలిపి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తామని అంతకంటే తమ దగ్గర ఏమీ లేదని చెప్పడంతో యాక్సిడెంట్ కు గురైన తన కూతురు కుమారుడు బతికించుకునేందుకు తండ్రి రామచంద్రారెడ్డి బంధువుల నుంచి ఇప్పటికే 15 లక్షల వరకు అప్పులు తెచ్చి వైద్యం చేయిస్తున్నాడని ఇక తనకు అప్పు ఇచ్చేవారు కూడా లేరని తన పిల్లల వైద్య ఖర్చులకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలు ఈ బీద కుటుంబం పరిస్థితిని గమనించి తమవంతు సహాయ సహకారాలు అందించి తన పిల్లలను ఆదుకోవాలని లబోదిబోమంటూ తీవ్ర మనోవేదనకు గురవుతున్న రామచంద్రారెడ్డి దంపతుల తీరు వర్ణనాతీతమని వారి కుటుంబ దీనస్థితిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులు సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి లు మానవతా దృక్పథంతోని స్పందించి అడిదెల వినిష అడిదెల సతీష్ రెడ్ల వైద్య ఖర్చులకు సహకారం అందించాలని భారత వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర కమిటీ పక్షాన తాము విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖులు, సాయం అందించేవారు ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు.భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,సూర్యాపేట జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కందుల వీరబాబు,భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు గోకుల శేఖర్, రెడ్డి మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ఎస్సైగా శీలం లక్ష్మణ్




**ధర్మారం జూన్ 30 ( నినాదం న్యూస్):**
ధర్మారం ఎస్సైగా శీలం లక్ష్మణ్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సత్యనారాయణ ను రామగుండం విఆర్ కు బదిలీ అయ్యారు . మంచిర్యాల టౌన్ ఎస్ఐగా పనిచేసిన శీలం లక్ష్మణ్ ధర్మారం బదిలీ చేయగా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.

## ఉచిత వైద్య శిబిరం



**అల్వాల్, జూన్ 31 (నినాదం న్యూస్):**
అల్వాల్ డివిజన్ రిట్రీట్ కాలనీ దగ్గర ఉచిత ఐ క్యాంప్ నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి ఐ కేర్ హాస్పిటల్ వారు,డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలు చేసి, అవసరం ఉన్నప్పుడు 50% లో రాయితీ కల్పించి ఆపరేషన్లు చేస్తారని తెలియపరిచారు. కార్యక్రమంలో సిబ్బంది, సందీప్ రెడ్డి, ముజ్జు ప్రణీత పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు జిహెచ్ఎంసిలో విలీనంపై హర్షం




**అల్వాల్, జూన్ 31 నినాదం న్యూస్) :**
కంటోన్మెంట్ బోర్డ్ జిహెచ్ఎంసి ల అలీనంపై హర్షం వ్యక్తం చేస్తూ శాసనసభ్యులు శ్రీగణేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పికెట్ లోని అంబేద్కర్ చౌరస్తాలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది..అనంతరం శాసనసభ్యులు శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం అయ్యేందుకు చొరవ చూపిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కంటోన్మెంట్ ప్రజల చిరకాల కోరిక అయిన బోర్డు విలీనం నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు అవ్వడం చాలా ఆనందంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు...

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30 (నినాదం న్యూస్):**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అల్పాహారం పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ప్రయాణికులకు సుమారు 300మందికి ఉచితంగా వారు అల్పాహారం పంపిణీ చేశారు.ప్రతి ఆదివారం ఉదయం 8గంటలకు ఈ అల్పాహారం పంపిణీ కార్యక్రమం ఉంటుందని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి దాతలు ముందుకు రావాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రత్నం రాజం,గెల్లి జయరాం యాదవ్,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,రాజన్న,నాగుల లింగయ్య,డోలి సుకుమార్,కీర్తి మల్లేష్,వెంకటస్వామి,రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.